ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

బుధవారము, నవంబరు 7, 2007

12 వ శా. స. XII స. వాల్యూం -- IX నంబరు --3

శక సంవత్సరము - 1929, కార్తీకం - 16

**WEDNESDAY, THE 7th NOVEMBER, 2007**

**12 L.A. XII S. VOL-- IX No. - 3**

16 - Kartik, 1929 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| ఉప సభాపతి | : | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గురునాధ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి |
| | | శ్రీ డి.నరేంద్రకుమార్ |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శులు | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ కె. తులసీరాం |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ టి.రామచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజా సుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ ఎన్.కె. బెంజమిన్ |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగూరామ్ |
| | | శ్రీమతి పి. సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి. సుశీల |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
(పన్నెండవ సమావేశము : మూడవ రోజు)
**బుధవారము, నవంబరు 7, 2007**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమము (వాయిదా తీర్మానముల గురించి)
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(అనుబంధము –1)
3. సభా సమక్షంలో ఉంచిన పత్రములు

&&&

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR.SPEAKER: Today I have received seven Adjournment Motions.

1. Adjournment Motion given notice of by Dr. Nagam Janardhan Reddy garu and others regarding non-distribution of surplus land to the landless poor and alienation of crores worth of lands in Road No. 10, Banjara Hills, Hyderabad to the private people is disallowed.

2. Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao garu and others regarding issuance of G.O.117 for establishment of nodal agency to utilise the funds allocated to various departments under special component plan and tribal sub-plan (TSP) is disallowed.

3. Adjournment Motion given notice of by Sri Nomula Narsimhaiah garu and others regarding non-implementation of the recommendations of Koneru Ranga Rao Committee and non-distribution of recognised vacant lands to the landless poor is disallowed.

4. Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy garu and others regarding measures to be taken to provide the rights to the acquired lands by the landless poor and to lift all the alleged cases, arrests etc. against them during the land struggle is disallowed.

5. Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi sahab and others regarding the attempts of the State Government to dispossess the Wakf Board of Manikonda Wakf lands by moving court to declare the wakf notification illegal is disallowed.

6. Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding non solvation of various financial problems of handloom workers leading suicides is disallowed.

7. Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu garu regarding non-payment of compensation and rehabilitation to the farmers who lost their lands under Sriram Sagar Project is disallowed.

డా. నాగం జనార్ధనరెడ్డి (నాగర్ కర్నూల్): రాష్ట్రంలో వందల కోట్ల రూపాయల భూములు ఏ విధంగా కొల్ల గొడుతున్నారో చూడండి.

(అంతరాయం)

డా. జి. విజయరామారావు (ఘనాపూర్): పవర్‌లెస్ నోడల్ ఏజన్సీ. జి.ఓ. ఆల్‌రెడి వచ్చింది.

(అంతరాయం)

MR. SPEAKER: Statement is ready. నిన్న స్టేట్‌మెంట్ కావాలని అన్నారు. ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇవ్వడానికి ఒప్పుకొంది. స్టేట్‌మెంట్ చేయడానికి రెడీగా ఉంది. గిట్టుబాటు ధరలపై చర్చ మధ్యలో ఉంది. అది అయిపోయిన తరువాతైనా చేస్తారు. లేదంటే, చర్చ మధ్యలో నేను ఈ రోజు టైమ్ ఫిక్స్ చేస్తాను.

(అంతరాయం )

డా. జి. విజయరామారావు : పవర్‌లెస్ నోడల్ ఏజన్సీ. జి.ఓ. ఆల్‌రెడి వచ్చింది.

MR.SPEAKER: What is this? ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత, మీరు ఒక నిర్ణయానికి రావాలి. Statement will be made. Let the Government make a statement.

(టి.ఆర్.ఎస్. శాసనసభ్యులు శ్రీ టి. హరీష్‌రావు, శ్రీ ఎ.గోవిందనాయక్, కెప్టెన్ వి. లక్ష్మీకాంతరావు మరియు డా. కె. నగేష్‌లు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లారు.)

I request the Hon'ble Members to please resume your seats. ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత కూడా మీకు అసంతృప్తి ఉంటే అడగండి. Whay do you నేను చెపుతున్నది మీకు అర్థం కావడం లేదా. Government will make a statement on this issue. ప్రభుత్వ ఉద్దేశ్యం ఏమిటి, జి.ఓ.లో ఏమి ఉందన్నదన్న వివరాలు స్టేట్‌మెంట్ ద్వారా వస్తాయి. రూల్ పొజిషన్ మీకు తెలియదా.

(తెలుగుదేశం శాసనసభ్యులు తమ తమ స్థానాల్లో నిలబడి ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం .. దోపిడి రాజ్యం దొంగల రాజ్యం అంటూ నినాదాలు చేశారు.)

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : ఈ సమస్యకు పరిష్కారం కావాలా వద్దా. మీకు నేను పరిష్కార మార్గాలు చూపించాను. మీరు మీ మీ స్థానాలకు వెళ్లండి. Unless the Government makes its announcement....

(అంతరాయం)

డా. జి. విజయరామారావు : జి.ఓ. వచ్చింది. ఇది పవర్‌లెస్ జీ.ఓ.

మిస్టర్ స్పీకర్ : If you want discussion on this, you please give me a notice, I will examine and take a decision. ఏ విషయాలు ఉన్నా, చర్చలో పాల్గొంటున్నప్పుడు చెప్పాల్సింది చెప్పండి. ఈ విధంగా ఇక్కడకు వచ్చి అల్లరి చేస్తే నడవదు. నేను మీకు మార్గాలు చూపించాను. స్టేట్‌మెంట్ అక్కరలేదని మీరంటే నోటీసు ఇవ్వండి. నోటీసు వద్దు, స్టేట్‌మెంట్ వద్దు అంటే ఎట్లా. You are all senior members స్టేట్‌మెంట్ అక్కరలేదని అంటేవేరే రూల్ ప్రకారం నోటీసు ఇవ్వండి. నేను అడ్మిట్ చేయిస్తాను. మీరు నోటీసు ఇస్తే we will మీరేమైనా చెప్పదలచుకొంటే చర్చ ప్రారంభమైన తరువాత మీరు మాట్లాడండి. ఈ విధంగా మాట్లాడితే Nothing goes on record.

ఉ.8.40

( అంతరాయం )

By 10.00 a.m., the Question Hour will be closed. Therefore, if you want me to run the house, you have to cooperate with the Chair. మీరు మాట్లాడటానికి, చర్చించడానికి ఏ ఏ పద్ధతులు ఉన్నాయో, రూల్సు ఉన్నాయో వాటిని వాడుకుని మీరు చేయాలి. నా ముందు నిలబడి ఈ

విధంగా చేయడం కాదు.  నేను చెప్పిన విధంగా చేస్తే  సబ్జెక్టుకు  టైం దొరుకుతుంది.  లేకపోతే  మీరు మీ సమయం కోల్పోతారు.

(Interruptions)

Regarding the Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi sahab, I have already made it clear that as the Hon'ble Home Minister is away from the City, after he comes back, I will hold a meeting with him in my chambers and sort out the issue. Please cooperate with the Chair.

The House is adjourned for half an hour.

(The House then adjourned at 8.41 a.m. for half an hour)

**(THE HOUSE REASSEMBLED AT 9.10 A.M. WITH THE HON'BLE SPEAKER IN THE CHAIR)**

(ఈ సందర్భంగా తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ గౌరవ సభ్యులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ స్పీకర్ పోడియం వద్దకు వెళ్లారు.)

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు కూడా తమ స్థానాల వద్ద కూర్చుని పేపర్ క్లిప్పింగులను ప్రదర్శించారు.)

MR. SPEAKER : I request the Members to please go back to your seats. ఈ ఇస్యూపై ముఖ్యమంత్రి గారు అనౌన్స్‌మెంట్ చేస్తానని చెప్పారు కదా! He will make an announcement in that regard and then subsequently we can take necessary action on that.

(INTERRUPTIONS)

You give me notice under different Rule and that will be examined. వెంకట రెడ్డి గారూ, నర్సింహయ్య గారూ, జనార్ధన్‌రెడ్డి గారూ,హరీష్ రావ్ గారూ you give me notice under different Rule that will be examined and taken up.

(INTERRUPTIONS)

Now no more on that. You give me notice under different Rule. What am I saying? You give me notice. Please sit down.

(INTERRUPTIONS)

I have made it very clear, you give me notice it will be taken up. Please give me notice. It will be examined and taken up. No more on that. If you want me to run the House, please cooperate. Question No. 8340 Minister for Infrastructure and Investment….

(INTERRUPTIONS)

Please go back to your seats. మీరు ఆ అంశాలను ఏవిధంగా ప్రస్తావించాలో నేను మార్గాలు చూపించాను. మీరు వాటిని ఉపయోగించుకోండి. I have given you all the options and please utilize the options. If you insist on keeping the House in the state of pandemonium then we cannot run the House. Owaisi Sab! Minister for Revenue is not here. Minister has agreed to call for a meeting. ఆయన వచ్చిన తరువాత definitely we will have a meeting on that. ఆ ఇస్యూ పై డిస్కస్ చేసుకోవచ్చు. Now please go and sit down.

(INTERRUPTIONS)

Please give me notice. It will be examined and taken up. దయచేసి వెళ్లి కూర్చోండి.

(INTERRUPTIONS)

This is not good. Please go back. వెళ్లి మీ సీట్లలో కూర్చోండి.

(INTERRUPTIONS)

This is my appeal to all the Members. There are Seven different issues. ఈ రోజు ఏడు అడ్జర్న్‌మెంట్ మోషన్ నోటీసులొచ్చాయి. ఏడు డిఫరెంట్ డిఫరెంట్ ఇస్యూస్‌పైన వున్నాయి. వాటిని చర్చించాలంటే వున్న మార్గాల గురించి మీకు చెప్పాను. If you want the House to run it will run otherwise, if you do not want me to run the House, I will not run the House. If there was

one issue we can sit and sort it out but there are Seven different issues. I request all the Members to kindly go back to your seats.

(INTERRUPTIONS)

ప్రశ్నోత్తరాలను పూర్తి చేసుకుందాము. ప్రశ్నోత్తరాలలో మీరు లేవనెత్తిన అంశాలన్ని కవర్ అవుతాయి.

Do you want me to run the House or not? Should I run the House or not? All the Floor leaders have to decide whether I have to run the House or not. There are Seven different issues. ప్రశ్నోత్తరాలలో అవన్నీ కవర్ అవుతాయి. ముందు ప్రశ్నోత్తరాలను పూర్తి చేసుకుందాము. దయచేసి అందరూ వెళ్లి కూర్చోండి.

(పోడియం వద్దనున్న తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ గౌరవ సభ్యులు "వద్దు వద్దు మాకొద్దు పవర్‌లెస్ నోడల్ ఏజెన్సీ మాకొద్దు"- "వద్దు వద్దు మాకొద్దు పవర్‌లెస్ నోడల్ ఏజెన్సీ మాకొద్దు " అంటూ నినాదాలు చేయసాగారు. )

(తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు తమ స్థానాల వద్ద కూర్చుని " ఇదేమి రాజ్యం ...... ఇదేమి రాజ్యం - దోపిడి రాజ్యం ...... దొంగల రాజ్యం ....... " అంటూ నినాదాలు చేయసాగారు)

What is this? My appeal to the Members please go back . I am requesting all the Members to go back to your seats. This is my last appeal. I am appealing once again బిఎసిలో నిర్ణయం అయ్యింది. బిఎసిలో నిర్ణయించిన తరువాత పట్టింపు ఎందుకు? kindly cooperate.

(INTERRUPTIONS)

Well, I am going to adjourn the House once again. The House is adjourned for 15 minutes.

(The House then adjourned at 9.16 am for 15 minutes)

**(After the break, the House re-assembled at 9.31 a.m. with the Hon'ble Speaker in the Chair).**

********

డాక్టర్ కె. నగేష్ (ఆలేరు)ః సార్, సమస్య పరిష్కారం చేయండి.

మిష్టర్ స్పీకర్ ః సమస్యకు పరిష్కార మార్గం చూపించాను కదా . దానిపై మీరే విచారణ చేసుకోవాలి. టిఆర్‌యస్ ఇష్యూపై గవర్నమెంటు ఎనౌన్స్‌మెంటు చేస్తామన్నారు, టిడిపి వారు ఇచ్చిన నోటీసుపై స్టేటు మెంటు ఇవ్వమని చెప్పాను. ఎంఐఎం వారి నోటీసుపై మినిష్టర్‌గారు వచ్చిన తర్వాత మీటింగు పెడతామన్నారు. నిన్న మీరు ఇచ్చిన వాయిదా తీర్మాన అంశంపై క్వశ్చన్ అవర్‌లోనే ప్రశ్న వుంది, నిన్ననే అది పరిష్కారం అయ్యేది, అదీ పోయింది. కొమిరెడ్డి రాములుగారు అడిగిన దానిపై ఆల్‌రెడీ గవర్నమెంటు ఎస్యూరెన్స్ వుంది. The only thing left is that the House should run.

(ఈ దశలో టిఆర్‌యస్ పార్టీ సభ్యులు వెల్‌లోకి వచ్చారు. )

MR. SPEAKER : Question No.8340 Minister for Infrastructure and Investments. It is already 9.30 am, single supplementary only.

(టిఆర్‌యస్ పార్టీ సభ్యులు నోడల్ ఏజన్సీకి స్పెషలాఫీసర్ కావాలని అడుగుతున్నారు. )

విజయరామారావుగారూ, బిఏసి మీటింగులో ఏమి జరిగిందో మీకు పూర్తి అవగాహన వుంది. ఎనౌన్స్ మెంటు చేస్తామని ప్రభుత్వం అంగీకరించింది.

శ్రీ కె. రోశయ్య ః అధ్యక్షా, ఈ నోడల్ ఏజన్సీ సెటప్ అన్నది మన రాష్ట్రంలో కొత్తగా మొదలు పెట్టు కుంటున్నాం . మీ అందరి ఆలోచనలు దృష్టిలో పెట్టుకుని , గవర్నమెంటు కొంత ఎక్సర్‌సైజ్ చేసి గవర్నమెంటు జీఓ జారీ చేయడం జరిగింది. ఆ జీఓ అమలు ఇంకా ప్రారంభం కాలేదు. ఆ జీఓలో అడిషన్స్, డెలిషన్స్ ఉండాలన్నా, లేకపోతే ఇది అంత ఎఫెక్టివ్‌గా ఉండదనే భావన కలిగితే రెండు పద్ధతులున్నాయి. కొద్ది రోజులు అమలు జరిగిన తర్వాత చూసి అనుభవాలనుబట్టి మార్చుకోవడం ఒకటి . లేదు, మొదలుపెట్టిన సంద ర్భంలోనే దీనికి ఈ రకమైన మార్పుంటే మంచిదని అనుకుంటే మీకు తోచిన సలహాలు, సూచనలు రిటెన్‌గా గవర్నమెంటుకు ఇవ్వండి, Government will examine . మనం కొత్తగా ప్రయత్నం మొదలు పెట్టాం . ముఖ్యమంత్రిగారు ఇంకొక మాట కూడా అంగీకరిస్తున్నారు. ఇద్దరు మంత్రులు కూర్చుంటారు. మిమ్మ లను పిలుస్తారు, కూర్చుని డిస్కస్ చేసుకుని కావలసిన మార్పులు చేసుకోవచ్చనే మాట కూడా ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు.

డాక్టర్ కె. నగేష్ః ముఖ్యమంత్రిగారికి ఇష్టం వుంది గానీ అధికారులే తప్పుదోవ పట్టిస్తున్నారు.

శ్రీ కె. రోశయ్య ః దేనికైనా న్యాయబద్ధమైన పరిష్కారం వుండాలి. మీరు అడుగుతున్న మాటకు ప్రభుత్వం పాజిటివ్‌గా స్పందించి ...

శ్రీ నాయని నర్సింహారెడ్డి (ముషీరాబాద్): ముఖ్యమంత్రిగారు హౌస్‌లో వున్నారు, వారిని చెప్పమనండి.

శ్రీ కె. రోశయ్య : ప్రతిదీ ముఖ్యమంత్రిగారి లెవెల్‌లో కావాలంటే అది కష్టం . అవసరమైతే ఇద్దరు మంత్రులు కూర్చుని మాట్లాడిన తర్వాత , మొత్తానికి కలిపి ఏదైనా కొత్త సమస్య మీ స్థాయిలో పరిష్కరించుకోలేనిది వస్తే then you can come to the Chief Minister.

MR. SPEAKER : We leave it there now. Question No. 8340... Minister for Infrastructure and Investments....

శ్రీ నాయని నర్సింహారెడ్డి : సార్, ముఖ్యమంత్రిగారు సభలో వున్నారు, ఆయనే చెప్పాలి ఈ అంశంపై

మిస్టర్ స్పీకర్ : నేను చెప్పాను, తర్వాత మంత్రిగారు చెప్పారు . ఆ తర్వాత సియం గారు చెప్పాలా? ఏమిటిది నర్సింహారెడ్డిగారూ?

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### కాకినాడలో నౌకానిర్మాణ కేంద్ర నిర్మాణం

ప్రశ్న నెం. 21(8340)

శ్రీ ముత్తా గోపాలకృష్ణ, – గౌరవనీయులైన మౌలిక సదుపాయాలు, పెట్టుబడి, ఓడరేవుల శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) కాకినాడలో షిప్ బిల్డింగ్ యార్డు నిర్మించడానికి ప్రైవేటు సంస్థలు ఆసక్తి చూపుతున్న విషయం వాస్తవమేనా?

ఆ) అట్టి నిర్మాణాల వల్ల వేలాది మంది ప్రజలు ఉద్యోగ అవకాశాలు పొందడానికి అవకాశం వున్న విషయం వాస్తవమేనా?

ఇ) నిర్మాణంలో ఆలస్యానికి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే కారణమవుతున్న విషయం కూడా వాస్తవమేనా?

ఈ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి?

**మౌలిక సదుపాయాలు, పెట్టుబడి, ఓడరేవుల శాఖా మంత్రి( శ్రీ యం . వెంకట రమణారావు):**

అ) లేదండీ

ఆ) లేదండీ

ఇ) లేదండీ

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(అంతరాయం)

MR. SPEAKER : I request the Members, kindly go back to your seats. మీకు కావలసింది చెప్పారు, మినిష్టర్స్‌తో మీటింగు అవుతుంది. Let the House continue. You have stalled the House for one hour.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నేను ఆ శాఖను చూసే మంత్రిని కాదు, ముఖ్యమంత్రిగారితో సంప్రదించి వారి సలహా మేరకు చెప్పాను తప్ప నా హోదాలో చెప్పలేదు, నా అంతకు నేను ఇచ్చిన హామీ కాదు.

శ్రీ నాయని నర్సింహారెడ్డి : ముఖ్యమంత్రిగారు హౌస్‌లో వున్నారు, వారిని చెప్పమనండి.

శ్రీ కె. రోశయ్య : ముఖ్యమంత్రిగారు హౌస్‌లో వుంటే ....... సార్, వారికి సియంగారు చెప్పవలసి వస్తే, నేను చెప్పినదంతా ఉపసంహరించుకుంటున్నాను, రికార్డుల నుంచి తొలగించండి, వారికి ఏది కావాలంటే అది చేసుకుంటారు.

MR. SPEAKER : Vijayaramarao garu, please be serious on the matter. Government has given you a clear assurance. మీరు, సంబంధిత మంత్రులు కూర్చుని మాట్లాడవచ్చని చెప్పారు. ఆ చర్చల తర్వాత ఇంకా ఏమైనా ambiguity వుంటే అప్పుడు సియంగారి దగ్గరకు వెళ్లవచ్చనే మాట చెప్పారు. What has been already told, that is being reiterated.

డాక్టర్ కె . నగేష్ : స్పెషల్ ఆఫీసర్ లేకుండా ఎలా అమలు చేస్తారు సార్? మహారాష్ట్రలో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వుంది. మహారాష్ట్ర గవర్నమెంటు ఏవిధంగా చేసిందో ఆవిధంగా ఇక్కడ కూడా ఈ ప్రభుత్వం చేయాలి కదా . మహారాష్ట్ర స్ఫూర్తి ఏమీ లేదు. నోడల్ ఏజన్సీ స్ఫూర్తి ఏమీ లేదు. నోడల్ ఏజన్సీని ఏర్పాటు చేస్తే తప్పకుండా స్పెషల్ ఆఫీసర్‌ను ఎపాయింట్ చేయాలి.

మిస్టర్ స్పీకర్ : మీకు ఏమైనా అభ్యంతరాలుంటే వాటిని మంత్రిగారి దగ్గర జరిగే సమావేశంలో చెప్పవచ్చు . Then you can find a way out. Government has reacted on the issue. Nothing more than this. Please, cooperate and let the House run. Don't be insistent on the matter where the solution has been found. మీరు లేవనెత్తిన అంశానికి పరిష్కారం వచ్చింది , మిగతావి ఏమైనా వుంటే you can take up later.

డాక్టర్ కె. నగేష్ : నోడల్ ఏజన్సీ స్ఫూర్తి ఇందులో లేదు. అందుకే దీన్ని తప్పు అంటున్నాం .

MR. SPEAKER : I am very sorry to say that it is a deliberate attempt to hold the House when the issue has already been addressed. When the Government has come forward, what more you need? Please, go back to your seats.

డాక్టర్ కె. నగేష్ : మేము తప్పు చేస్తున్నామా సార్? Please, come to out rescue Sir.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్స్ దగ్గర మాట్లాడిన తర్వాత మీకు పరిష్కారం దొరకలేదనుకుంటే మళ్లీ you can come back to the House. ఈ విధంగా హౌస్‌లో అల్లరి చేస్తే ఏమి న్యాయం జరుగుతుంది? When we have found a solution, what more you need ? I am sorry, this is not the way. మీకు అన్ని రూల్స్, రెగ్యులేషన్స్ తెలుసు . రూల్స్‌ను ప్రక్కన పెడుతున్నాం, సాంప్రదాయాలను ప్రక్కన పెడుతున్నాం, అన్నింటినీ ప్రక్కనబెట్టి మాట్లాడతామంటే ఎలా? It cannot be done.

డాక్టర్ జి. విజయరామారావు : అధ్యక్షా, ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే మేము అడిగింది ఇవ్వవచ్చు కదా.

MR. SPEAKER : Kindly don't try to hold the House. Please, cooperate with the Chair. We will have a meeting with the Ministers concerned. If you are not satisfied with the outcome of the meeting, you can come back to the House and take up.

(ఈ దశలో టిఆర్‌యస్ సభ్యులు పోడియంలోకి వచ్చి కూర్చున్నారు.)

మిష్టర్ స్పీకర్ : విజయరామారావుగారూ, మీరు అడుగుతున్న దాని మీద, మీకున్న డిమాండు మీద – గవర్నమెంటు సంబంధిత మంత్రులతో మీటింగు ఏర్పాటు చేస్తామని ఒప్పుకోవడం జరిగింది. మీరు, వాళ్లు కూర్చుని మాట్లాడిన తర్వాత, పరిష్కారం కాకపోతే ఇక్కడికి రండి. This House cannot take decisions like this. You are the Floor Leader. Though we have found a solution, you are holding the House.

(పోడియంలో వున్న టిఆర్‌యస్ పార్టీ సభ్యులు – మాకొద్దు మాకొద్దు పవర్ లేని జీ.ఓ. అంటూ గట్టిగా నినాదాలు చేశారు. )

This is something unfair. 20 Members try to hold up the House. This is totally unfair attitude. ఎజెండా అంతా పోతోంది. When I have found a solution, when the Government has responded, when the meeting is being arranged, ఇంతకంటె ఎక్కువ ఈ హౌస్‌లో చేసేదేమీ లేదు. I am sorry to say .........

ఉ.9.40

(మాకొద్దు మాకొద్దు పవర్ లెస్ జిఒలు మాకొద్దు అని టిఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు. )

MR. SPEAKER: It is totally unfair. In a Parliamentary system:, the House cannot run, when a solution has been found. మీ ఎజెండా అంతా పోతుంది. ఇంతకంటే ఎక్కువ ఈ హౌస్‌లో చేసేది ఏమి లేదు. అయామ్ సారి when the Government has responded and when a meeting is being arranged. మీటింగ్ అరేంజ్ చేశాము. మీతో , ప్రభుత్వం కూర్చుని మీటింగ్ కండక్ట్ చేస్తామని చెప్పింది. హౌస్‌లో మీటింగ్ జరగదు. హౌస్‌లో చర్చలు జరుగుతాయి.

(అంతరాయం )

What is this? Where we are heading?. ఇంతకంటే ఎక్కువ పరిష్కారం ఏమి చేయాలి చెప్పండి. మీటింగు కావాలంటే మీటింగ్ పెడతామని అనౌన్స్ చేశారు. చర్చల్లో సంతృప్తి చెందకుంటే మరల హౌస్‌కు వచ్చి చెప్పండి. What more do lyou want?

( ఎస్‌సి, ఎస్‌టిలకు న్యాయం జరగాలని టిఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు(అనుబంధము -1)

Except the postponed questions, the rest of the questions are deemed to have been answered.. All the papers deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

SRI MANDALI BUDDHA PRASAD (MNISTER FOR ANIMAL HUSBANDRY AND DAITY DEVELOPMENT) 1) I lay on the Table a copy of the 29th Annual Report of the Andhra Pradesh Meat Development Corporation Limited for the year 2005-2006, in compliance with Section 619-A of the Companies Act, 1956 along with reasons for delay.

2) SRI ANAM RAMANARAYANA REDDY (MINISTER FOR INFORMATION & PUBLIC RELATIONS, TOURISM CULTURE, CINEMATOGRAPHY, ARCHAEOLOGY AND MUSEUMS ARCHIVES) I lay on the Table a copy of the 31st Annual Report of the Andhra Pradesh State Flim Television and Theatre Development Corporation Limited for the year 2005-2006, in compliance with Section 619-A of the Companies Act, 1956.

MR.SPEAKER: Papers laid on the Table

My last appeal to the Hon'ble Members is please go back to your seats.

Now the House is adjourned to meet again at 8-30 a.m. on Monday the 12th Novemb er, 2007.

( Then the House adjourned, At 9-43 a.m. to meet again at 8.30 AM on 12-11-07)

--------------